ప్రజాశక్తి
సోమవారం 17 మార్చి 2025
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

నేటి నుండి టెన్త్ పరీక్షలు

కృష్ణాలో 22,341, ఎన్‌టిఆర్ జిల్లాలో 31,231 మంది విద్యార్థులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), ఎడ్యుకేషన్ (విజయవాడ)

నేటి నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా 22,341 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. వీరిలో 11,770 మంది బాలురు, 10,571 మంది బాలికలు ఉన్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 145 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో బి కేటగిరి కింద 23, సి కేటగిరి కింద 52 కేంద్రాలను గుర్తించారు. పరీక్షల నిర్వహణకు 145 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులను, 52 మంది సిట్టింగ్ స్క్వాడ్, 5



ఫ్లయింగ్ స్క్వాడ్, 10 మంది రూట్ ఆఫీసర్స్‌ను 10 మంది అడిషనల్ రూట్ ఆఫీసర్స్‌ను 52 మంది కస్టోడియన్స్‌ని నియమించారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరగనున్నాయి. గతంలో పరీక్షలు ప్రతిరోజూ జరిగేవి అయితే ఆయా తేదీలలో నిర్వహించే పరీక్షల మధ్య ఒక రోజు సెలవు ఇవ్వడం ద్వారా విద్యార్థి తరువాత రాసే పరీక్షకు సిద్ధమయ్యేందుకు సమయం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. విద్యార్థులు హాల్‌టికెట్ చూపించి ఉచిత బస్సు (మిగతా 2లో)

పరీక్షల టైమ్ టేబుల్

మార్చి 17వ తేదీన తెలుగు, 19న హిందీ, 21న ఆంగ్లం, 22న ఓరియంటల్ ఎగ్జామ్, 24న గణితం, 26న భౌతిక శాస్త్రం, 28న జీవశాస్త్రం, 29న ఒకేషనల్ కోర్సు (లాంగ్వేజ్), 31 లేదా ఏప్రిల్ 1న సాంఘిక శాస్త్రం పరీక్షలు జరుగనున్నాయి.

ఏర్పాట్లు కట్టుదిట్టం

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పదో తరగతి పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా పోలీసు అధికారి ఆర్.గంగాధర్‌రావు, క్షేత్రాధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పదో తరగతి పరీక్షల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 145 కేంద్రాలలో ప్రారంభంకానున్న పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థిలను తనిఖీ చేసేందుకు కొన్నిచోట్ల మహిళా పోలీసుల కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, దీంతో సచివాలయం పరిధిలో పనిచేస్తున్న మహిళ పోలీసుల సేవలను కొంతసేపు వినియోగించుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు విద్యార్థులకు నిబంధనలు కచ్చితంగా తెలియజేయాలని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో డిఇఓ పివిజె రామారావు, ఉమ్మడి కృష్ణాజిల్లా పరిశీలకులు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు

రేపటి నుండి ప్రజాప్రతినిధులకు క్రీడా పోటీలు

ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు

ప్రజాశక్తి-విజయవాడ

ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సిలకు ఈ నెల 18 నుండి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. ఆదివారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన అనంతరం టెన్నిస్ కోర్టులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు దాదాపు 12 రకాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 18, 19 తేదీల్లో మధ్యాహ్నం మూడు గంటల నుండి క్రికెట్, టెన్నిస్, టెన్నికాయిట్, త్రోబాల్, బాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, వంద మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్, టెబుల్ టెన్నిస్ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. అలాగే ఈ నెల 20న హరిత బెర్మ్ పార్క్‌లో బడ్జెట్ డిన్నర్‌తో పాటు క్రీడా పోటీల్లో (మిగతా 2లో)

సర్వేలతో సతమతం

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు పని భారం
- ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలకు సిద్ధమవుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మేము మనషులమే.. మాకేమీ నాలుగు చేతులు... నాలుగు కాళ్లు లేవు.. ఒక రోజులో ఎన్ని పనులు చేయగలం... పది నుండి ఇరవై సర్వేలు ఇవిగాక రోజువారీ విధి నిర్వహణలో చేయాల్సిన పనులు ఇలా ఒక దాని వెంట ఒకటి పనులు మీద పడటంతో మానసిక ఆందోళనకు గురవుతూ అనారోగ్య సమస్యల బారిన పడుతున్నామంటూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమపై పనిభారం తగ్గించాలని ఇప్పటికే కొన్ని మండలాల్లో మండల స్థాయి అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినట్లు సమాచారం. భవిష్యత్తులో దశల వారీ ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలవుతుంది. నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి తమపై అధిక పని భారం మోపుతుందని గ్రామ, వార్డు సచివాలయ, గ్రామ పంచాయతీ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక పనుల వల్ల తమలో చాలా మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. ఒక్కో ప్రభుత్వానికి కొన్ని ప్రాధాన్యత అంశాలు ఉంటాయి ఈ నేపథ్యంలో ప్రణాళిక బద్దంగా ప్రాధాన్యత అంశాలు బట్టి పనులు సర్దుబాటు చేసి పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉంటుంది. ఈ ప్రభుత్వంలో అలా కుకుండా వరుస సర్వేలతో అధిక పని భారం మోపుతూ తమను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నట్లు ఆయా శాఖల ఉద్యోగులు తెలుపుతున్నారు.

అసలే ఒక ఒకవైపు సిబ్బంది కొరత మరోవైపు సాంకేతిక సమస్య, మరీ ముఖ్యంగా నిధుల కొరతతో ప్రభుత్వం చెబుతున్న సర్వేలు చేయాలంటే తమ వల్ల కావడం లేదని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పాటు గ్రామ



పంచాయతీ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా 883 గ్రామ సచివాలయాల పరిధిలో 7,947 మంది, 440 వార్డు సచివాలయాల పరిధిలో 3700 మంది, 497 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 700 మంది వరకు విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అప్పజెప్పే సర్వేలతో సమన్వయం లోపం ఏర్పడంతో పాటు కొన్ని సందర్భాల్లో గందరగోళ పరిస్థితులు కూడా నెలకొంటున్నట్లు తెలుస్తోంది. ఒక సర్వే చేస్తుండగానే మరో సర్వే చేయాలని చెప్పడంతో ఏ సర్వే చేయాలో తెలియక ఉద్యోగులు అయోమయానికి గురవుతున్నారు. ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయల పరిధిలో మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, వర్క్ ఫ్రమ్, హౌస్ హోల్డ్స్ జియో ట్యాగింగ్, పి4 సర్వే, పిఎసిఎస్ సర్వే, లెదర్ ఆర్టిసెన్స్ సర్వే, ఆరు సంవత్సరాల పిల్లల మిస్సింగ్ ఆధార్ సర్వే, నాన్ ఏపీ రెసిడెంట్స్ సర్వే ఇలా (మిగతా 2లో)



17-3-2025 సోమవారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.23
18-03-2025 మంగళవారం
సహర్ (ఉదయం) : 4.56

పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం చాలా గొప్పదని, ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాముల త్యాగనిరతిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రేమ, నిస్వార్థంతో కూడిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత గొప్ప వ్యక్తుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరేందుకు కృషి చేయాలని సూచించారు.



నివాళులర్పిస్తున్న కలెక్టర్

విజయవాడ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయాలను అనుసరిస్తూ, ప్రజలకు సేవ చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిచి, అభివృద్ధి పరమైన కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపి నాయక్, మేనేజర్ ఎయుబి శర్మ పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములకు నివాళులర్పిస్తున్న మేయర్, విఎంసి సిబ్బంది

పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు కృషి : ఎంపి

ప్రజాశక్తి-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం. అందుకే అలాంటి మహనీయుడు ఆశయాలను, ఆలోచనలను స్ఫూర్తి గా పొందేందుకు వచ్చే ఏడాది కల్లా పశ్చిమ నియోజకవర్గంలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఎపి ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని సామరంగ చౌక్ సెంటర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలనే కతనిశ్చయంతో వున్నారని తెలిపారు. ఇక పశ్చిమ నియోజకవర్గాన్ని అత్యంత సుందరంగా ఆధునీకరణ చేసేందుకు చేపట్టబోయే పనుల్లో భాగంగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా తెలుగు ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. పొట్టి శ్రీరాములు జీవితం ఎప్పటికీ అనుసరణీయమన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం అనితరసాధ్యమంటూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎపి ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు (చంటి), డివిజన్ ప్రధాన కార్యదర్శి అమరమురళి, టిడిపి నాయకులు శివశర్మ, నూకాల నాగేశ్వరరావు, పీతాబుజ్జి, సంతోష్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేసిన కృషీవలుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస మార్గాలలో పయనిస్తూ, మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారి కష్టాలకు చెలించి భాష ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి అమరులయ్యారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కన్నా తన ప్రాణమేమీ ఎక్కువ కాదని నిరాహార దీక్ష చేపట్టి మరణించగా, మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించారు. అలాంటి మహనీయుని స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపుకొని వారి బాటలో పయనిస్తూ, లక్ష్యాలను సాధించాలని తెలిపారు.

నేడు కలెక్టరేట్లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 17వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

103వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి: ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావాల్సిన బకాయిలు కోసం చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి నూట మూడ వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. దీక్షలో బి దానయ్య, ఎండి ఇస్మాయిల్, సిహెచ్ పిచ్చయ్య, బి నవనీతం, శివకుమారి కూర్చున్నారు, ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిలు మాత్రమే తమ అడుగుతున్నామని చెప్పారు. తామేమి కోర్కె లు కోరడం లేదని, ప్రభుత్వం ఇది గమనించాలని చెప్పారు. యాజమాన్యం, కార్మికుల మధ్య సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, ఎస్ కే భాష, వై సుబ్బారావు, వై యెహెూషువ. బి సూర్య ప్రకాష్ రావు, సాంబయ్య, వై రమాదేవి పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి


నేటి నుండి టెన్త్ పరీక్షలు

ప్రయాణ సౌకర్యం కూడా పొందవచ్చు. 23 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న ఓపెన్ స్కూల్ పరీక్షలకు 1,087 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏ విధమైన సమాచారం, సహాయ సహకారాలు కావాలన్నా కృష్ణాజిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసినకంట్రోల్ రూమ్ నెంబర్లు 9848232601, 9490050226లకు సంప్రదించవచ్చు.

ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 168 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 31,231 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 27,683 మంది ఉన్నారు. 168 పరీక్షా కేంద్రాలలో 168 చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులు, 1848 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షల ప్రశ్నాపత్రాల పంపిణీకి 50 కస్టోడియన్ పాయింట్‌లను, 12 రూట్లుగా ఏర్పాటు చేశారు. వీటితో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ 5, సిట్టింగ్ స్క్వాడ్ 5 బృందాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా విద్యా శాఖాధికారి ఎన్.వి.సుబ్బారావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 168 పరీక్షా కేంద్రాలలో ఆరు సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. ఇక్కడ పరీక్షల నిరంతర పర్యవేక్షణతో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అర గంట ముందుగా అనుమతిస్తారు. విద్యార్థులు పరీక్షా హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదు.

వందేళ్ల నాటి చెట్టు మాయం





ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలోని ప్రధాన సెంటర్‌కు అతి సమీపంలో ఉన్న వేప చెట్టును కొంతమంది అక్రమార్కులు యథేచ్ఛగా నరికేసి కలపను తరలించారు. స్థానిక ఎస్బిఐ కి ఎదురుగా ఆర్ అండ్ బి, పంచాయతీకి చెందిన స్థలంలో దశాబ్దాల చరిత్ర కలిగిన వేపచెట్టు ఉంది. ఆ చెట్టు నీడన కొంతమంది చిరు వ్యాపారులు వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వేప చెట్టుకు సమీపంలో ఓ ప్రైవేట్ వైద్యశాల త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతుంది. ఈ నేపథ్యంలో ఆసుపత్రికి అడ్డుగా ఉందని ఆదివారం తెల్లవారుజామున చడి చప్పుడు కాకుండా ప్రోక్లైన్, కొంతమంది కూలీల సహాయంతో వేప చెట్టును నరికి కలపను తరలించారు. ప్రభుత్వం ఓ పక్కన ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ఊరూరా చెత్తను తొలగిస్తూ చెట్లు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ చెట్లు నాటిస్తున్నారు. మైలవరంలో మాత్రం ఇందుకు విరుద్ధంగా దశాబ్దాల చరిత్ర కలిగిన చెట్లను నరకటం గమనార్హం. ఇంత జరుగుతున్న అధికారులు మామూలు మత్తులో జోగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ స్థలంలో ఉన్న వేప చెట్టును ప్రైవేట్ వ్యక్తులు తొలగించటం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు అందిన కాడికి దండుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దశాబ్దాల చరిత్ర కలిగిన వేప చెట్టును తొలగించి కలప తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రేపటి నుండి ప్రజాప్రతినిధులకు క్రీడా పోటీలు

విజేతలకు బహుమతుల ప్రదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం శాసన సభ సంస్కృతి సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మళ్లీ పాత సాంప్రదాయానికి స్వాగతం పలకటం గొప్ప నిర్ణయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, టూరిజంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యాశాఖ ద్వారా విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందేలా విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ దశాబ్ధం క్రితం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించే సాంప్రదాయం ఉండేదని, మళ్లీ సీఎం చంద్రబాబు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం హర్షనీయమన్నారు. సమావేశంలో ఏపీఎల్ఏ సెక్రటరీ ప్రసన్న కుమార్, టీడీఎల్పీ ఇన్‌ఛార్జ్ కోనేరు సురేష్, శాఫ్ ఏవో రమావత్ వెంకట రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేలతో సతమతం

సుమారు 12 నుండి 15 సర్వేలు రోజువారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వీటికి తోడు రోజువారి పనులు చేయాల్సి ఉంది. ఇలా ఓ పక్క యాప్ సర్వేలు మరోపక్క రోజువారి పనులతో సతమతమవుతూ అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇది ఇలా ఉండగా మార్చి నెల ఆర్థిక సంవత్సరం ముగింపు కావడంతో ఇంటి, నీటి కుళాయిల బకాయిలు వసూళ్లు చేయాలని, టార్గెట్లు పెట్టి మరీ ఒత్తిడి చేయడంతో ఏమి చేయాలో తెలియక ఆందోళనకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో టార్గెట్‌లు పూర్తి చేయకపోతే సస్పెండ్ చేస్తామని, షోకాజ్ నోటీసులు ఇస్తూ అధికారులు బెదిరించడంతో తమపై పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే కొన్ని మండలాల్లో మండల స్థాయి అధికారులకు ఆయా ఉద్యోగ సంఘాల తరపున వినతిపత్రాలు అందించారు. ఇదే విధంగా జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే దశలవారీగా ఆందోళన చేయడానికి కూడా వెనకాడబోమని ఉద్యోగులు తెలుపుతున్నారు.

మచిలీపట్నం నగర అభివృద్ధే లక్ష్యం : మంత్రి



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఆదివారం మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి మచిలీపట్నం నగరంలోని 19వ డివిజన్లో రూ.14.48 లక్షల విలువైన సిఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆ డివిజన్లో రూ.5.70 లక్షల వ్యయంతో పైలాన్ పార్కుకు కాంపౌండ్ వాల్, అదేవిధంగా పార్కులో రూ.8.78 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పైలాన్ పార్క్ పార్కు సుందరీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. దీనికి సమీపంలోని పోర్ట్ రోడ్డును మచిలీపట్నం రైల్వే స్టేషన్ నుంచి మూడు స్తంభాల సెంటర్ వరకు 80 అడుగుల వెడల్పుతో రోడ్డును విస్తరించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఇటీవల రహదారులకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేస్తూ నగరంలోని డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించామని, త్వరలో వాటికి కూడా నిధులను తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండి రామకృష్ణ, కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయం పనులు పూర్తి చేస్తాం

త్వరలో మచిలీపట్నం మున్సిపల్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను పున ప్రారంభి పూర్తి చేస్తామని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.ఆదివారం ఆయన నగర కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్లో పాత రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మాణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించారు.




విద్యార్థులకు సామగ్రి అందిస్తున్న దృశ్యం

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పదవతరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసం,సానుకూల ఆలోచనలతో పరీక్షలకు సిద్ధం కావాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు తెలిపారు. ఆదివారం మచిలీపట్నం మండలం భోగిరెడ్డిపల్లి గ్రామంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పరీక్షా సామగ్రి అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సురేష్ బాబు విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు భవిష్యత్తును నిర్దేశించుకోవడానికి మొదటి మెట్టు అని అన్నారు. పరీక్షల గురించి ఎలాంటి ఆందోళన, ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దాల వెంకటేశ్వరరావు, బడుగు రవి,గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆత్మవిశ్వాసంతో కూడిన కృషి విజయాలు సాధ్యం అవుతాయని ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. చల్లపల్లి మండలం కొత్త మాజేరు గ్రామంలోని షారోను ప్రార్థన మందిరం ఆర్థిక సాయంతో 10వ తరగతి పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.శుభకుమార్,ఎం. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో అగ్నికుల క్షత్రియుల సంక్షేమంతో పాటు తీర ప్రాంత గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన అగ్నికుల క్షత్రియ ప్రతినిధుల అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తీర ప్రాంత గ్రామాలలోని సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలలో అగ్నికుల క్షత్రియులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా మంత్రి కొల్లు రవీంద్ర ఎంపీ బాలశౌరి శాసనసభ్యులు మండల ప్రసాద్ తదితర సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బా గోవర్ధన్, మాజీ జడ్పిటిసి కన్నా నాగరాజు, మోపిదేవి మండలం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్ రావు, మత్స్యకార సంఘం నాయకులు కర్రి కృష్ణమూర్తి, విశ్వనాథపల్లి బిక్షం పాల్గొన్నారు.

ఇసుక రవాణా అరికట్టాలని వినతి



అక్రమ రవాణా చూపిస్తున్న సొసైటీ సభ్యులు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలో ఇసుక బుసక దొంగలు రెచ్చిపోతున్నారు. మండలంలో రొయ్యూరు నుంచి ఐలూరు వరకు ఇసుకపాయ దిబ్బలు ఉన్నాయి. ప్రతి గ్రామానికి ఎస్సీ బీసీ సొసైటీ భూములు ఉన్నాయి. అక్రమార్కులు జేబులు నింపుకోవడానికి ఇసుక - బుసక ప్రధాన మార్గంగా కనిపిస్తుంది. కొంతమంది గ్రూపులుగా ఏర్పడి ముందుగానే ఇసుక బుసక అవసరమైన వారితో రేట్లు మాట్లాడుకుని డోర్ డెలివరీలు చేస్తున్నారు. జెసిబిలను రాత్రి 9గంటల సమయంలో సొసైటీ భూములలో దించుతారు. తెల్లవారు జాము నాలుగు గంటల వరకు జెసిబి లతో ఇసుక -బుసకను ట్రాక్టర్లలో లోడ్ చేసి అక్రమార్జన చేస్తుంటారు. రోజుకు ఒక ప్రాంతంలో ఇదే తంతు కొనసాగుతోంది. ప్రతి గ్రామానికి వీఆర్వో ఇతరత్రా అధికారులు ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. జెసిబి తో పెద్దపెద్ద గొయ్యిలను పెట్టి బుసకను దొంగతనంగా తోలుకు పోయారని సొసైటీ సభ్యులు చాగంటి పోటి వెంకట సుబ్బారావు, మంగళాపుర్వ కోటేశ్వరరావు, వేములమడ సాంబశివరావు, ముట్టుకూరి రామలింగం తదితర బీసీ సొసైటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మచిలీపట్నం మండలం కానూరు పంచాయితీ పరిధి రాయపల్లి గ్రామంలో ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. వంక మణి వద్ద నుండి 20 మద్యం క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెంకటేశ్వరమ్మ తెలిపారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం రామ శేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.





ఒరిగిన విద్యుత్ స్తంభాలు

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- నందివాడ : మండలంలోని ఇలపర్రు గ్రామం వద్ద రోడ్డుపైకి ఒరిగిన విద్యుత్ స్తంభాల సమస్యలు పరిష్కారించడంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో స్థానిక గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలు రోడ్డు పక్కకు ఒరిగి అటువైపుగా ప్రయాణం చేసే వాహనదారులు ఎప్పుడు మీద పడతాయో అని తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చేతికి అందేమాదిరిగా తయారైనా ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలు గ్రామాల రైతులు, వాహన చోదకులు ఆరోపిస్తున్నారు. చేతికందే వైర్లు ఉన్నాయని, స్తంభాలు ఒరిగిపోయాయని రైతులు పలు మార్లు అధికారులకు విన్నవించుకుంటున్నాపట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

క్షతగాత్రులకు పరామర్శ

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లిలో ఆదివారం పలువురిని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు వెళ్లి తిరిగి వస్తూ జనసేన పార్టీ నాయకులు పోతన శివ వెంకటనారాయణ, కేతరాజు కస్తూరావు శుక్రవారం రాత్రి పాలకొల్లు వద్ద రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాల పాలయ్యారు. పార్టీ నాయకులు వారికి నరసాపురంలో చికిత్స చేయించి, మచిలీ పట్నంలో అదనపు పరీక్షలు చేయించి ఆదివారం స్వగ్రామానికి చేర్చారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించి, వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. అలాగే జనసేన పార్టీ నాయకులు గోపాల్, శబరి తండ్రి తంగెళ్లమూడి శ్రీనివాసరావు ఇటీవల గ్రామంలో ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు. గ్రామానికి చెందిన బండారు రాజు కుమారుడు సాయి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. మండలి వెంట జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, ఉపాధ్యక్షులు భోగి రెడ్డి సాంబశివరావు మొరకనపల్లి నరేష్, సీనియర్ నాయకులు బాదర్ల లోలాక్షు నాయుడు, గోళ్ళ శ్రీనివాస్ ఉన్నారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున్న మండలి వెంకట్రామ్

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలోని పర్ణశాల ప్రార్థనా మందిరము ఆధ్వర్యంలో స్థానిక మల్లంపల్లి రోడ్డులో రాఫా ఫస్ట్ ఎయిడ్ సెంటర్లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. గుడ్ ఫ్రై డే, ఈస్టర్ పర్వదినాల సందర్భంగా ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వాహకులుఆదివారం ఏర్పాటు చేశారు. మచిలీపట్నంకు చెందిన డాక్టర్ తోట వీరేంద్రనాథ్ బీపీ, షుగర్, జలుబు, దగ్గు, ఆస్తమా, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, దీర్ఘకాలిక వ్యాధులు, వర్టిగో, పక్షవాతం వంటి వ్యాధులు పరీక్షలు జరిపారు. సుమారు 200 మంది రోగులకు పర్ణశాల ప్రార్థనా మందిరము ఆధ్వర్యంలో రూ.40 వేల విలువైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రార్థనా మందిరానికి సంబంధించిన విశ్వాసులు రోగులకు తమ సహాయ సహకారాలు అందించారు. అనారోగ్యవంతులు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కోలా దానియేలు, పిఎన్.రాజు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు సుకన్య, కిరణ్, సంఘ సభ్యులు రాము, బాలాజీ, వినయ్, వెంకటరత్నం, పాల్ డానియేలు, ప్రశాంత్, సన్నీ, చంద్రశేఖర్, బిందు, పార్ధు, రాకేష్, పట్టీ, దాసు తదితరులు పాల్గొన్నారు.



పేర్ని నానిని కలిసిన గూడూరు వైసిపి నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పెడన నియోజవర్గం గూడూరు మండల వైఎస్సార్ నాయకులు మాజీ మంత్రి, కృష్ణా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేర్ని వెంకటరామయ్య (నాని)ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ మీద నమ్మకం ఉంచి పార్టీ పదవులు ఇచ్చినందుకు పేర్ని వెంకటరామయ్య నాని కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేర్ని నాని వచ్చిన నాయకులను జిల్లాలో మరియు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం పలు సలహాలు సూచనలు చేశారు. పేర్నిని కలిసిన వారిలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గొరిపర్తి రవికుమార్, జిల్లా కమిటీ సెక్రటరీ యాక్టివిటీ పెండి వెంకన్నబాబు, గూడూరు మండల అధ్యక్షులు సమ్మెట జయవర్ధన్ ఉన్నారు.

18న డప్పు కళాకారుల మహాధర్నా

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లోని డప్పు కళాకారుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నిర్వహించనున్న మహాధర్నా జయప్రదం చేఆయలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంద్ర మాల్యాద్రి, ఒ.నల్లప్ప పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ డప్పు ప్రాచీన కాలం నుంచి తన శబ్దంతో, ఆటపాటలతో సమాజాన్ని చైతన్య పరుస్తూ తన చాటింపు ద్వారా సమాచారాన్ని చేరవేస్తూ ఉపయోగపడిందని అన్నారు. మన రాష్ట్రం లోని అన్ని గ్రామాల్లో డప్పు కళాకారులున్నారని, ప్రధానంగా వీరంతా దళితులు తరతరాలుగా డప్పు కళను వృత్తిగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు చేపడుతున్న మహాధర్నాలో డప్పు కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కాలుష్య నివారణలో భాగస్వాములు కావాలి

విజయవాడ : ఒక సారి మాత్రమే ఉపయోగపడే ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగం నిలిపివేయడం, కాలుష్య నివారణకు తీసుకునే చర్యల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని బీమావైద్య సేవల డైరెక్టర్ (డిఐఎంఎస్) వి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాన్ని శనివారం ఉదయం స్థానిక గుణదలలోని ఇఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేశారు. ఆవరణలో మొక్కలు నాటారు. పరిసరాల పరిశ్రుభత, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై రోగులు, సహాయకులు ఆసుపత్రి సిబ్బందికి అవగాహన కల్పించారు. ముందుగా వైద్యాధికారులు, సిబ్బంది, బీమాదారులు పర్యావరణాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆంజనేయులు, జాయింట్ డైరెక్టర్ బి.చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వర్రే జ్యోతి పర్యావరణ పరిరక్షణం కోసం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచటంలో అందరూ మరింతగా బాధ్యతగా ఉండాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రజలు రోజుకు కొంత సమయం కేటాయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ఒక్కసారి వాడిపారవేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల ప్రజల ఆరోగ్యానికే కాకుండా పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, రోగులు, వారి సహాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిరునాళ్లకు సహకరించాలి : ఎసిబి

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులోని లక్ష్మీ తిరుపతమ్మ తల్లి తిరునాళ్లలో భాగంగా ప్రధాన ఘట్టమైన అన్నిగండ్లపాడు గ్రామం నుంచి సోమవారం వచ్చే పసుపు కుంకుమ, బండ్లు కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని నందిగామ ఎసిపి తిలక్ అన్నారు కార్యక్రమానికి సంబంధించిన పోలీస్ స్టేషన్లో వివిధ పార్టీ నాయకులతో పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టింటి పసుపు కుంకుమల కార్యక్రమానికి భారీగా యాత్రికులు వస్తారని అందుకు అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు, బందోబస్తు నిర్వహిస్తామని అన్నారు. పోలీసులకు అందరూ సహకరించాలని తెలిపారు. మైకుల్లో రెచ్చగొట్టే మాటలు, పాటలు, లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్, మండల వైసిపి అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు యానాల సురేష్, టిడిపి నాయకులు పొందూరి సుధాకర్, తోట్టెంపూడి మురళి, మాదినేని వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో పెనుగంచిప్రోలు కాజ్‌వేపై ఏర్పాటు చేసిన లైటింగ్‌ను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగంచిప్రోలు అభివృద్ధి ప్రదాత చింతల అన్నారు. పెనుగంచిప్రోలు మునేటి వరదకు కాజ్‌వేపై లైటింగ్ స్తంభాలు కొట్టుకుపోవడంతో తొమ్మిది నెలల నుండి కాజ్‌వేపై రాత్రిపూట ప్రయాణించాలంటే భయంగా ఉండేదని అన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య స్థానిక పంచాయతీ వారిని లైటింగ్ వేయమని కోరగా నిధుల లభ్యత లేవని తెలపగా చింతల సొంత ఖర్చు భరించారన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అంతర్జాతీయ దంతవైద్య సమాఖ్య (ఎఫ్‌డిఐ) ఆధ్వర్యంలో ప్రతి ఏటా మార్చి 20వ తేదీన ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని నిమ్రా దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో నోటి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రజలలో నోటి ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ వారం అంతా వివిధ అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం ఇబ్రహీంపట్నంలోని ఐశ్వర్యా గ్రాండ్ అపార్ట్మెంట్స్ లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.

స్ఫూర్తిలో ప్రత్యేక వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం



విజయవాడ : చిన్నారుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయాలనే ముఖ్య ఉద్దేశంతో నగరానికి చెందిన స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో మే 31 వరకు నిర్వహించనున్న ప్రత్యేక వేసవి శిక్షణా తరగతులను మనీషా డెంటల్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డా:వై.భవన్ చంద్, మనీషా డెంటల్ కేర్ సర్జన్ డా: కే.లక్ష్మీ సమీర ప్రారంభించారని స్కూల్ డైరెక్టర్ స్ఫూర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్.వై.భవన్ చంద్, డాక్టర్ కె.లక్ష్మీ సమీర మాట్లాడుతూ అలసిన శరీరానికి విశ్రాంతి ఎంత అవసరమో అలాగే చదివీ చదివీ పరీక్షలు రాసి అలసిపోయిన విద్యార్థులకు ఆడవిడుపుగా ఉండేందుకు కళలలో శిక్షణ అంత అవసరమన్నారు. ఈ 2024–2025 సంవత్సరానికి గానూ బడ్డింగ్ ఆర్టిస్ట్ అవార్డు సిద్దార్థ పబ్లిక్ స్కూల్‌లో నాల్గో తరగతి చదువుతున్న సుధా ధ్రువన్ చంద్‌కి అందజేసారు. ఈ సందర్భంగా స్ఫూర్తి క్రియేటివ్ టీం మెంబెర్స్‌తో ఏర్పాటు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ చూపరులని విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రత్యేక వేసవి శిక్షణా శిక్షణా తరగతుల్లో భాగంగా ...ఫ్రీ హ్యాండ్ డ్రాయింగ్,పెన్సిల్ షేడింగ్,పెన్ డ్రాయింగ్, కార్టూన్స్,పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్, కాలిగ్రఫీ, పేపర్ క్విల్లింగ్,క్లే మౌల్డింగ్, మండాల ఆర్ట్,మైక్రో ఆర్ట్, లీఫ్ ఆర్ట్,ఫోటోగ్రఫీ,ఫోటోషాప్, డిజిటల్ పెయింటింగ్‌లతో పాటు మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారు యేటా నిర్వహించే టెక్నికల్ గ్రేడ్ లోయర్ / హయ్యర్ పరీక్షలకీ, టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఆన్ లైన్, ఆఫ్‌లైన్ క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు పాలిక్లినిక్ రోడ్‌లో లలితా జ్యూయిలరీ ఎదురుగా ఉన్న మనీషా డెంటల్ కేర్ బిల్డింగ్ గల 'స్ఫూర్తి' క్రియేటివ్ ఆర్ట్ స్కూల్‌లో గానీ లేదా 9985857599 నెంబర్‌లో గానీ సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమాన్ని క్రియేటివ్ టీం మెంబెర్స్ పర్యవేక్షించగా పేపర్ క్విల్లింగ్ ఆర్టిస్ట్ మేడా రజని, ఓరిగామి ఆర్టిస్ట్ లంకే పద్మజ యువ చిత్రకారులు నేహా, హేమంత్ సాయి కుమార్, గోపీ మనోజ్ పాల్గొన్నారు.



రోడ్డుకు గండ్లు పూడ్చివేత

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామ అడవుల్లోగల మద్దులమ్మ దేవాలయానికి వెళ్లే రోడ్డుకు పడిన గండ్లు పూడ్చివేత కార్యక్రమం చేనట్టారు. గత ఏడాది సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు రోడ్డుకు గండ్లు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. వైసిపి హయాంలో మద్దులమ్మ లోయకు వెళ్లేందుకు గొట్టుముక్కల పరిటాల నరసరావుపాలెం కంచికచర్ల తదితర గ్రామాల ప్రజలు దాదాపు రూ.25 లక్షలు విరాళం వసూలు చేసి మద్దులమ్మ తల్లి లోయ నుండి అమ్మవారి దేవాలయానికి వెళ్లి 700 మీటర్ల దూరం దాదాపుగా సిమెంట్ రోడ్డు నిర్మించారు. సిమెంట్ రోడ్డు దిగువన 300 మీటర్లు మట్టి రోడ్డు నిర్మించారు. అయితే 2024 సెప్టెంబర్ లో వచ్చిన భారీ వర్షాలకు సిమెంట్ రోడ్డు మినహా మట్టి రోడ్డు మొత్తం అడవిలో నుంచి వచ్చిన వరద నీటికి కొట్టుకుపోయింది. దీనివల్ల కిలోమీటర్ దూరం అడవిలో నడిచి దేవాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామ మాజీ సర్పంచ్ గుదే రంగారావు కుమారుడు ప్రముఖ వ్యాపారి గుదే వెంకటేశ్వరరావు (బుజ్జి) స్పందించి ఆదివారం నుండి ఈ రోడ్డు మరమ్మతులు ప్రారంభించారు. రంగరారావు, వెంకటేశ్వరరా వును పలువురు అభినందిస్తూ గండ్లు పూడ్చివేతపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాచైతన్య యాత్ర దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 22వ డివిజన్లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ దోనేపూడి కాశీనాథ్ నాయకత్వంలో కోత మిషన్ రోడ్ ఆనంద భవన్ రోడ్ ఆయిల్ కొట్టు రోడ్డులో ప్రజల దగ్గర నుంచి సమస్యలను తెలుసుకున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో కరెంటు ఎఇతో ఆ సమస్యలపై కాశీనాథ్, అక్కడికక్కడే మాట్లాడి పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. మిగతా సమస్యలపై సంబంధిత అధికారులకు తెలియజేస్తామని స్పందించకుంటే ప్రజల్ని కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేపడతామని కాశీనాథ్ చెప్పారు. ముఖ్యంగా ఆయిల్ కొట్టు రోడ్లో కాల్వలు తీయట్లేదని సైడ్‌డ్రైన్లు ఎక్కడికక్కడే పగిలిపోయి ఉండటం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని కరెంటు బిల్లులు బాగా పెరిగాయని పట్టాల రిజిస్ట్రేషన్ కోసం పనిచేయాలని తదితర సమస్యలను ప్రజలు వివరించారు. ఆనంద భవన్ రోడ్‌లో రోడ్డు సరిగా లేదని కొత్తగా రోడ్డు నిర్మించాలని ఆ రోడ్డును ఫీడర్ రోడ్డుకు కలపాలని డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేదని స్థానికులు చెప్పారు. ముఠావర్కర్స్‌లో మాట్లాడినప్పుడు ఇంతకు ముందులాగా పనులు లేవని కరెంటు బిల్లులు ఇతర నిత్యావసర వస్తువులు రేట్లు బాగా పెరిగాయని ముఠా కార్మికులు, స్థానిక మహిళలు వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల చిన్నారావు తూర్పు నగర కమిటీ సభ్యురాలు కాయల కుమారి పార్టీ కార్యదర్శులు కాయల లక్ష్మణరావు వాజా శ్రీనివాసరావు, పి.కొండ కె.ఆనంద్ కె.రమణయ్య ఎ.శివ తూలుగు యేసు ఎర్రన్న జూపూడి బాబు గోకా సూర్యనారాయణ కోరట్ల రవణమ్మ బత్తుల తవితమ్మ ఆకుల దుర్గ కొప్పిశెట్టి శ్రీనివాసరావు, ఎస్‌కె నాగూర్ మాధవరెడ్డి కోరట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ఏ.కొండూరు :** ఎ.కొండూరు మండలం చైతన్య నగర్ గ్రామంలో జగనన్న కాలనీని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ఆ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు పేదలకు ఇళ్ల స్థలాల కోసం భూమిని కొనుగోలు చేసిందని, ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో పేదలు నివాస యోగ్యంగా లేని ప్రాంతాన్ని ఎంపిక చేసి ఇళ్ల స్థలాలను కేటాయించారన్నారు. కానీ ఇప్పటి వరకు ఆఫ్లాట్ లో మట్టి తోలి అభివద్ధి చేసిన పరిస్థితి లేదన్నారు. ఆ ప్రాంతమంతా పెద్దపెద్ద చెట్లు మొలసి అడవి ప్రాంతంగా తయారయిందని, ఊరికి దూరంగా ఉండటం వలన పేదలు అక్కడికి వెళ్లే పరిస్థితి లేదన్నారు. కావున కూటమి ప్రభుత్వం ఆ ఇళ్ల స్థలాలను రద్దుచేసి కొత్తగా ఊరికి దగ్గరలో ఉన్న టువంటి భూమిని సేకరించి పేదలకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి అభి వద్ధి చేసి పేదలకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం మండలంలో ప్రజల ఎదుర్కొం టున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఈనెల 24వ తేదీన తహశీల్దార్ కార్యా లయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిం చనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పానెం ఆనందరావు, నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, రావుల రామకష్ణ, సోమా ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులు తిరుగుతూ గ్రామస్తులను సమస్యలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో ముఖ్యంగా కోతులు, కుక్కల సమస్య తీవ్రతరంగా ఉందని, ఇటీవల కాలంలో కరెంటు ఛార్జీలు అధికలోడు పేరుతో వేలాది రూపాయలు బిల్లులు వచ్చాయని బాధితులు సిపిఎం నాయకుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు షేర్ మహ్మాద్ పేట గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో గల గంద్రాయి గ్రామ సమీపంలోని షేర్ మహ్మాద్ పేట గ్రామానికి ఇళ్ల స్థలాలను ఇచ్చారని, దూరంగా ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో ఆ స్థలాల్లోకి వెళ్ళటానికి ఎవరు ఇష్టపడటం లేదని దీంతో ఆ స్థలాలు స్థలాలుగానే ఉన్నాయని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన గ్రామంలో ఇళ్ల స్థలాలివ్వాలని కోరారు. వడ్డెర బజార్లో విద్యుత్ స్తంభానికి ట్రాక్టర్ తగలటంతో స్తంభం ఒరిగిపోయిందని ప్రమాదకరంగా ఉందని, ఆ స్తంభం స్థానంలో మరో స్తంభాన్ని వేరే ప్రాంతంలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, జె.వెంకటరావు, కాకనబోయిన సుబ్బారావు, పుట్టం హనుమంతరావు, కటకం గోపి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజాచైతన్యయాత్రలో భాగంగా కొండపల్లి 9వ వార్డు మల్కాపురం పేట ముస్తఫా నగర్‌లో మంజూరైన కనెక్టింగ్ 200 మీటర్ల రోడ్డుని తక్షణమే నిర్మించాలని, అగ్రిమెంటు వర్క్ ఆర్డర్ వచ్చిన రోడ్డును కొంతమంది వ్యక్తులు కావాలని అడ్డుకుంటున్నారని, స్థానిక అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని పేదలకు న్యాయం చేయాలని తక్షణమే రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ అధికారులతో చర్చలు జరిపి రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి యం.మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్‌కె బాషా, సిపిఎం నాయకులు ఎన్.ాబ్జి మల్కాపురం పేట కాలనీవాసులు పాల్గొన్నారు.


22వ డివిజన్‌లో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న కాశీనాథ్


ఎ.కొండూరులో పరిశీలిస్తున్న డి.వి.కృష్ణ


ఇబ్రహీంపట్నంలో ....


జగ్గయ్యపేటలో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

రెండ్రోజులకోసారి నీళ్లొస్తున్నాయి

- డ్రైనేజీలు లేక ఇబ్బందులు
- సిపిఎం బృందానికి సమస్యల వెల్లువ



గన్నవరం మండలంలో...



కంకిపాడు మండలంలో..

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం దళితవాడలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్య పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం దళితవాడలో ఆదివారం నిర్వహించారు. ఇళ్లకు వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా మంచినీళ్లు రావడంలేదని, రెండు రోజులకు ఓసారి నీళ్లు వస్తున్న పరిస్థితి ఉందని మహిళలు చెప్పారు. ఎంపీటీసీ సభ్యుడు రవి చెబుతూ.. సరైన డ్రైనేజీ సదుపాయం లేక మురుగునీరు నిలిచిపోయి దోమలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రోడ్లన్నీ ఆక్రమణకు గురయ్యాయని, వాటి తొలగింపుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. పంచాయతీలో అందరూ కుమ్మక్కై సొమ్ము స్వాహా చేస్తున్నారని, ఉన్నతాధికారులు కూడా పట్టించుకోవడం లేదని తెలిపారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి పంచాయతీ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు కాలువలలో డ్రైనేజీలు నిర్మించాలన్నారు. ముఖ్యంగా సిమెంట్ రోడ్లపై వేసిన చెత్తాచెదారం, మట్టి దిబ్బలు, గేదెలు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సూరగాని సాంబశివరావు, జాస్తి శ్రీనివాసరావు, చిటికెల రాజేశ్వరరావు, ఉడతా రామకృష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : తాగునీరు సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్ అన్నారు. ఆదివారం ఉయ్యూరు పట్టణంలోనే పదో వార్డులో ప్రజా చైతన్య యాత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా స్థానికులు 10 కుటుంబాల ప్రజలకు తాగునీరు సమస్య సిపిఎం బందానికి దష్టికి తీసుకువచ్చారు. రాత్రి సమయంలో దోమల బెడద ఎక్కువ అవుతుందని స్థానికులు వాపోయారు. విద్యుత్ చార్జీలు హద్దు అదుపు లేకుండా పెంచి అనేక విధాలుగా ప్రజలపై భారాలు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా వచ్చిన సమస్యలపై గ్రామ సచివాలయాలు మున్సిపల్ ఆఫీసుల్లో అర్జీలు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సిపిఎం కార్యదర్శి బి రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి కీర్తి లక్ష్మణరావు వెంకటరత్నం విజయ ఎస్ రామ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా తాడిగడప మున్సిపాలిటీ తాడిగడప కార్మిక నగర్ 2లో సిపిఎం బృందం పర్యటించింది. డ్రైనేజీలో వాటర్ ఆగిపోయి చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు సిపిఎం బృందానికి వివరించారు. పెనమలూరు మండలం సిపిఎం నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం ఐదవ మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాత లక్ష్మి, సిపిఎం తాడిగడప శాఖ కార్యదర్శి పి లక్ష్మీనారాయణ, సిపిఎం నాయకులు సిహెచ్ రాంబాబు, డి సింహాచలం, దుర్గాప్రసాద్, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు భవాని, యు ఈశ్వరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : ప్రజా యాత్రలో భాగంగా ప్రజా సమస్యలను గుర్తించేందుకు మండల పరిధిలోని వెలివోలు, నడకదుర్గ పంచాయతీ శివారు నాదెళ్ల వారి పాలెం గ్రామాలలో ఆదివారం సిపిఎం బందం పర్యటించారు. వెలివోలు ఎస్సీ,బీసీలకు కలిసి 40 మందికి నివేశ స్థలాలు మంజూరు చేస్తూ పట్టాలిచ్చి 10 పదేళ్లు గడుస్తున్నా నేటికీ స్థలాలు చూపలేదని మహిళలు వాపోయారు. స్థలాలు ఇస్తే, ఇల్లు కట్టుకుంటామని గ్రామస్తులు తెలిపారు. అలాగే స్మశాన వాటిక అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నడకదురు పంచాయతీ శివారు నాదెళ్ల వారి పాలెం లో వైయస్సార్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు సిపిఎం పార్టీ బందానికి విన్నవించారు. అంతర్గ రోడ్ల అద్వానంగా ఉన్నాయని,, జలమిషన్ ద్వారా ఇంటింటికి కూడా ఏర్పాటు చేస్తామని వంద రూపాయలు వసూలు చేశారని నేటికీ తాగునీరు సరఫరా చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉండటంతో వర్షాకాలం ఇబ్బందులు పడుతున్నామని సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కర్రిముల్లా, మేడేపల్లి వెంకటేశ్వరరావు నాయకులు అవనిగడ్డ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి చల్లపల్లి. (మొవ్వ)** : సిపిఎం బందం మొవ్వ మండల కేంద్రంలోని జగనన్న కాలనీ, గూడపాడు జెజె నగర్ లో ఆదివారం పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుంది. డ్రైనేజీ సౌకర్యం లేక వర్షాకాలం ఇబ్బంది పడుతున్నామని, పంచాయతీ కుళాయిల ద్వారా తాగునీరు రెగ్యులర్ గా రావడం లేదని, ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి జె జె నగర్ చెరువు వరకు ఉన్న విద్యుత్ స్తంభాలు విరిగిపోయినవి వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటుచేసి వీధిలైట్లు వెలిగించాలని, ఎలిమెంటరీ స్కూల్ స్కూలుకు వెళ్లే కాలువ రోడ్డు, కాలువపై వంతెన నిర్మాణం చేయాలని స్థానికులు కోరారు. సిపిఎం మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, మొవ్వ శాఖ కార్యదర్శి కాకి రాజశేఖర్, పార్టీ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు తాతా రాజారావు, మద్దుల కష్ణంరాజు, కనగాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్** : మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 32వ డివిజన్ లో మంచినీళ్ల కాలువ గట్టుపై నివసిస్తున్న ఎస్టి సామాజిక వర్గానికి చెందిన వారు ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, వెంటనే ఇల్లు కట్టించాలని సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కొరకు చైతన్య యాత్ర పిలుపులో భాగంగా ఆదివారం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్లో దేశాయపేట వార్పు వద్ద ఎన్నో ఏళ్ల నుంచి కాలువ గట్టు పైన నివసిస్తున్న ఎస్టీల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, పార్టీ నగర కమిటీ సభ్యులు సిహెచ్.జయరావు,ఎండి యూనస్ తదితర ఎస్టీలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి మండలం కమిటీ ఆధ్వర్యంలో ప్రజాచైతన్య యాత్రలో భాగంగా సిపిఎం నాయకులు పెద్ద తుమ్మిడి గ్రామంలో పర్యటించారు. పెద్ద తుమ్మిడి-బండ్లగూడెం మెయిన్ రోడ్డు శివాలయం ముందు నుంచి రోడ్లు గోతులు పడి ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలిపారు. స్కూల్ పిల్లలు సైకిల్ తొక్కుతానికి కూడా ఇబ్బందిగా ఉందని, చాలా సందర్భాల్లో గోతుల్లో పడిపోయిన సందర్భంగా స్కూల్ పిల్లలు ఉన్నారని గ్రామస్తులు వాపోయారు. గ్రామంలో మంచినీటి సమస్య బాగా ఉందని దశాబ్ద కాలం నుండి మంచినీటి సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



బంటుమిల్లి మండలంలో సమస్యలు చూపుతున్న దృశ్యం



మచిలీపట్నంలో...



మొవ్వ మండలంలో...



చల్లపల్లి మండలంలో..

కేంద్ర మంత్రి పెమ్మసానిని కలిసిన కెయు ఉపకులపతి



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కేంద్ర కమ్యూ నికేషన్లు, గ్రామీణాభివద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ మర్యాద పూర్వకంగా కలిసారు. అమరావతిలో కేంద్ర మంత్రిని కలిసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కష్ణా విశ్వవి ద్యాలయం లో అంతర్గత రహదారులు, ఇతర అభివద్ధి పనులకు సహకారం కొరకు చర్చించారు. తొలుత కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ ను సత్కరించి మొక్కను బహుకరించారు.

గృహాలకు దరఖాస్తు చేసుకోండి : ఎఇ

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్టీఆర్ పక్కా గహాలకు నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ ఎం. సురేష్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో 24 లేఔట్స్ ఉన్నాయని వాటిలో 3,763 మంది పక్కా ఇళ్లకు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఇంకా ఇళ్లు నిర్మాణం చేసుకోవాలని అనుకునేవారు వెంటనే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పక్కా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 2,30,000 ఇస్తుందన్నారు. గతంలో పక్కా ఇంటికి 1,80,000 ఇచ్చేవారని, ప్రస్తుతం ప్రభుత్వం మరో 50 వేల రూపాయలు పెంచిదన్నారు. ఎస్సీ బీసీ మైనార్టీలకు ఈ పెంపుదల వర్తిస్తుందన్నారు. ఎస్టీలకు రూ. 75 పెంచిందన్నారు. పేదలు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.



దేవస్థానంలో యాత్రికుల తాకిడి

మోపిదేవి దేవాలయానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-మోపిదేవి : భక్తుల పాలిట కొంగు బంగారం మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. దర్శనం క్యూలైన్లన్నీ భక్తులతో రద్దీగా కనిపించాయి. నాగపుట్ట వద్ద పాలు పోసే భక్తులు తమ వంతు కోసం ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వచ్చింది. ఒక్కరోజులో తొమ్మిది లక్షల 96 వేల 628 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. భక్తులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించేందుకు అన్నదానం షెడ్డు ముందు పెద్ద తాటాకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. దేవస్థానం అధికారులు భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా క్యూలైన్లను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరిస్తూ త్వరితగతిన స్వామి దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేశారు.

ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్‌కి ఇండియన్ సొసైటీ ఆధ్వర్యంలో హిందీ ఉపాధ్యాయులు జి మాల్యాద్రి ఆర్థిక సహకారంతో ఉచితంగా షుగర్ బీపీ టెస్ట్ లు నిర్వహించారు. ఆదివారం డాక్టర్ వంగర శేషగిరిరావు ప్రభుత్వ హాస్పటల్ టెక్నీషియన్ ఆర్ నరేష్ బాబు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు హరిప్రసాద్ శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, కష్ణారావు పాల్గొని వంద మందికి టెస్టులు నిర్వహించారు.

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 17వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామనిజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

కొండలమ్మను దర్శించుకున్న యాత్రికులు



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం సంధర్భంగా కొండలమ్మ అమ్మవారిని సుమారు 10 వేల మంది పైగా యాత్రికులు దర్శించుకున్నారు. అత్యధిక స్థాయిలో భక్తులు అమ్మ వారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే ఆలయం వద్ద ఏ విధమైన అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండల పరిధిలో సోమవారం నుంచి జరిగే పదవతరగతి పరీక్షలకు ఏర్పాట్లు అధికారులు పూర్తిచేశారు. 1,515 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండగా ఉయ్యూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏజీ అండ్ సీఎస్ జూనియర్ కళాశాల, ఫ్లోరా స్కూల్, రవీంద్ర భారతి, శ్రీచైతన్యస్కూల్, కాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, ఆకునూరు ప్రభుత్వ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన సదుపాయలు కల్పించినట్లు డీవైఈవో పద్మారాణి తెలిపారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలో గల ప్రతి గ్రామంలో చిల్లకల్లు పోలీసు స్టేషన్ సిబ్బంది రాత్రి పూట పటిష్ట నిఘా పెంచారు. ఈ నిఘా విభాగంలో ట్రైనీ ఐపియస్ మనీషా రెడ్డి ఆధ్వర్యంలో చట్ట వ్యతిరేక గంజాయిని నివారించడానికి, బహిరంగంగా మద్యం సేవించడంపై ప్రత్యేకంగా గ్రామాల్లో తిరుగుతూ అటువంటి వారిపై కఠిన చర్యలు చేపట్టారు. దీనితో పాటు ప్రమాదాలు నివారించడానికి ద్విచక్ర వాహనాని నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అనే ప్రభుత్వ ఆదేశాల మేరకు చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ సిబ్బంది వారి సిబ్బంది రాత్రి పూట ప్రత్యేక నిఘా డ్రైవ్ నిర్వహించారు. రాత్రిపూట డ్రోన్లతో, వాహనాలపై తిరుగుతూ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నలుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఉచిత ఇళ్ల స్థలాలివ్వాలని నేడు అర్జీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో రెండు, గ్రామాలలో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలివ్వాలని నిర్ణయించిన ప్రకారం అర్హులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని అర్జీలు చేయనున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల తహాశీల్దార్ కార్యాలయంలో అర్హులతో కలిసి అర్జీలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు అంబోజి శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు, ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మాశెట్టి రమేష్, పోతుపాక వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ నాయకులు షేక్ అసదుల్లా, భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పద్దమ్మ తల్లి, బాల ఆరేటమ్మ తల్లి తిరునాళ్ళ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల కేంద్రంలో రాఘవాపురం గ్రామంలో వేంచేసిన పద్దమ్మ తల్లి తిరునాళ్ళ వేడుకలో, రెడ్డిగూడెం మండలం, కొత్తనాగులూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల ఆరేటమ్మ తల్లి, శ్రీ గోపయ్య స్వామి, లక్ష్మీ తిరుపతమ్మ తల్లి, శ్రీ అంకమ్మ తల్లి అమ్మవార్ల తిరునాళ్ల మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ తిరునాళ్ళ మహోత్సవంలో మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వసంత మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాసనసభ్యులు కృష్ణప్రసాద్‌కి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్‌డిఎ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయిలో రెండు పరీక్షా కేంద్రాలు

ప్రజాశక్తి - వత్సవాయి :
ఈ నెల 17 నుంచి జరుగుతున్న పదో తరగతి పరీక్షలకు మండలం నుంచి 405 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎల్.నాగరాజు నాయక్ తెలిపారు. మండలంలో 9 ప్రభుత్వ పాఠశాలలో, నాలుగు ప్రయివేటు పాఠశాలలో ఉన్నాయని, భీమవరం, మంగోళ్ళు జిల్లా పరిషత్ పాఠశాలలు విద్యార్థులు జగ్గయ్యపేట మండలంలో పరీక్షలు రాయిస్తుండగా మిగతా పాఠశాలల విద్యార్థులు వత్సవాయి జడ్పీ పాఠశాలలోని రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారని అన్నారు. ఈ పరీక్షకు బాలురు 239 మంది, బాలికలు 166 మంది ఉన్నారని తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్ష కొనసాగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కావలసిన మంచినీరు వైద్య సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని వత్సవాయి ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు తెలిపారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని వెల్వడం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్త భాస్కర్ నగర్ కాలనీకి చెందిన వేముల స్వాములు (66) ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ టిడిపి అధ్యక్షుడు ప్రత్తిపాటి ప్రభాకర్, సెక్రెటరీ గుంజు రాంప్రసాద్లో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంజి అంజిబాబు, తన్నీరు గంగరాజు, వేముల వెంకటరావు, వేముల కొండలు తదితరులు పాల్గొన్నారు.

రుణాలపై సదస్సులు వినియోగించుకోవాలి


ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎమ్.ఎస్.ఎమ్.ఈ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్) రుణాలపై నిర్వహిస్తున్న సదస్సులు ప్రజలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కోరారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, జిల్లా ఎమ్.ఎస్.ఎమ్.ఈ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్) కో-ఆర్డినేటర్ మాదిగాని గురునాథం పట్టటణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం రాత్రి ఎమ్ఎస్ఎమ్ఇ రుణాలపై నిర్వహించబోయే అవగాహన సదస్సుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ పట్టణంలోని ఎమ్.ఎస్.ఎమ్.ఈ రుణాలపై ఏర్పాటు చేసే అవగాహన సదస్సులకు పూర్తి సహకారం అందిస్తానన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఒక టీమ్ ను ఏర్పాటు చేయటం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. జిల్లా ఎమ్ఎస్ఎమ్ఇ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మాదిగాని గురునాథం మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒకరు ఎంటర్ ప్రెన్యూర్ గా తయారై ఆర్థిక స్వాలంబన సాధించాలనే లక్ష్యంతో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)


రుణాల వివరాలు తెలుపుతున్న ఎంఎల్ఎ

పి.ఎమ్.జి.పి (ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్-ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం) ద్వారా అందించే ఎమ్.ఎస్.ఎమ్.ఈ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్) రుణాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ ప్రెసిడెంట్ మేక వెంకటేశ్వరరావు, జగ్గయ్యపేట రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ కట్టా వెంకట నరసింహారావు, సీనియర్ నాయకులు కొటూరు సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.

సచివాలయాల రేషనలైజేషన్‌పై వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఏపీ ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ జగ్గయ్యపేట పట్టణంలో ఒక వివాహానికి హాజరైన సందర్భంగా ఆదివారం జగ్గయ్యపేటలో విఆర్ఒల సంఘం సభ్యులు సచివాలయాల రేషనలైజేషన్‌పై వీఆర్వోలకు జరుగుతున్న నష్టంపై వినతి పత్రం అందజేశారు. దీనికి ఏపీ ఎన్జీవోల సంఘం మద్దతు కోరారు. అందుకు ఎన్జీవో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ సానుకూలంగా స్పందించి తన వంతు తప్పకుండా మద్దతు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, జిల్లా ప్రచార కార్యదర్శి షేక్ హుస్సేన్, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు ఏలూరు రాంబాబు, మండల సంఘం ప్రధాన కార్యదర్శి బి.లచ్చు నాయక్,


వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఎన్జీవో సంఘం జగ్గయ్యపేట తాలూకా కార్యదర్శి టి బాబూరావు, వత్సవాయి మండలం ఆర్ఐ డి.జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగభూషణం, ఎ వెంకటరత్నం, డి.మధార్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎఇ, ఇఇ, ఎస్ఇ

సమస్యలపై ఫిర్యాదు నేపథ్యంలో అధికారుల పర్యటన

విజయవాడ : మంచినీటి కొరత రంగు మార్పు పొల్యూషన్ సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు చేసిన ఫిర్యాదుకు ఎస్ఇ సత్యనారాయణ, ఈఈ వెంకటేశ్వరరావు, ఎఇ శ్రీనివాసరావు మహంతిపురం ప్రాంతంలో పర్యటించారు. 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, మాజీ కార్పొరేటర్ జి.ఆదిలక్ష్మి మహిళా సంఘం నాయకులు విజయలక్ష్మి రామారావు శివ స్థానిక మహిళలు మంచినీటి ఇబ్బందులను తెలిపారు. సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. పాడైపోయిన బోర్లు మంజూరైన కొత్త బోర్లు వెంటనే వేయించాలని, మంచినీటిలో మురుగునీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని, రంగు మారి రుచి మారుతున్న మంచినీటి సరఫరా పరిశుభ్రంగా అందించాలని కోరారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - మైలవరం : భార్యతో గొడవపడి ఉరేసుకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి మైలవరంలో జరిగింది. ఎస్ఐ కె.సుధాకర్ తెలిపిన వివరాలు ప్రకారం మైలవరం బంద్కర్ కాలనీకి చెందిన చెరుకుపల్లి రాఘవరావు (25) భార్య దుర్గాభవానీతో కలిసి నివాసం ఉంటున్నారు. తరచూ మద్యం సేవించి భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు. శనివారం రాత్రి మద్యం సేవించి భార్యతో గొడవపడి గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంత సమయం తర్వాత భార్య దుర్గాభవాని గమనించి మరొకరు సహాయంతో కిందకు దించి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అప్పటికే రాఘవరావు మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. దుర్గ భవానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రవాణా రంగంలో లారీ డ్రైవర్లే కీలకం : సిఐ

ప్రజాశక్తి - వీరులపాడు : రవాణా రంగంలో లారీ డ్రైవర్స్ కీలకమైన బాధ్యత వహిస్తున్నారని కంచికచర్ల సిఐ డి.చవాన్ పేర్కొన్నారు. వీరులపాడు మండల స్థాయి కార్మికుల అవగాహన సదస్సు బండారుపల్లి మహేష్ అధ్యక్షతన ఆదిఆవరం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రవాణా రంగంలో లారీ కార్మికులు కీలక బాధ్యత వహిస్తున్నారని ఆయన అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు లారీ డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటితోపాటు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, అన్నారు. ప్రతి ఒక్క లారీ డ్రైవరు డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. చిన్న చిన్న కారణాలతో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల్ని ఇబ్బంది పెట్టడం తమ ఉద్దేశం కాదని అన్నారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ చలానాల పేరుతో కార్మికులను ఇబ్బంది పెట్టడం సరికాదని, కూటమి ప్రభుత్వం, కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రైవర్లపై వేధింపులు పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లారీ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, వీరులపాడు మండల కార్యదర్శి ఎస్.కె.గౌస్, జిల్లా లారీ డ్రైవర్స్ (అండ్) క్లీనర్స్ యూనియన్ నాయకులు సహదేవురావు, కాజా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన రోడ్డులో గల యాన్నాకుల రాంబాబు షాపు వద్ద దాతలు ఏర్పాటు చేసిన 100 రోజుల కూలింగ్ వాటర్ పంపిణీ చలివేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరుతున్నాయని ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు ఎక్కువగా నీరు తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి. ఆదివారం ఉదయం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపి నాయక్, మేనేజర్ ఎయుబి శర్మ, సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. సత్యనారాయణపురంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శర్వాణి మూర్తి, నాయకులు దోనేపూడి శ్రీనివాస్, లంకా బాబు, కొల్లూరు రామకష్ణ, శనగవరపు శ్రీనివాస్, చాంద్, సనత్, కూనపులి ఫణి, కంభంపాటి ప్రసాద్ పాల్గొన్నారు. **మైలవరం :** టిడిపి పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. స్థానిక నూజివీడు రోడ్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **విజయవాడ :** పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గంలోని 59వ డివిజన్ సింగ్ నగర్ ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మరక శ్రీనివాస్, బెజ్జం జయపాల్, ఎస్కె బాషా, వేల్పుల రాజేష్, సుదర్శన్, తదితర నాయకులు


మైలవరంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కార్యకర్తలు పాల్గొన్నారు. **కంచికచర్ల :** ఆర్య వైశ్య సంఘం, మథియు వాసవి యువసేన ఆధ్వర్యంలో ఆదివారం కంచికచర్లలో ఘనంగా నిర్వహించారు. స్థినిక పెద్ద బజారులో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ జల్లా శ్రీనివాసరావు, సెక్రటరీ పెరుమాళ్ళ యశ్వంత్, గుండా దుర్గారావు, రాము, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



మచిలీపట్నంలో పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడని, ఆయన త్యాగం మరువలేనిదని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా కోర్టు సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి మంత్రి, ఇతర కూటమి నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కూటమి నాయకులు బండి రామకష్ణ, కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య) తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు : కలెక్టర్

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యులైన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జరిగిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలో కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఆంజనేయ ప్రసాద్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధికారత అధికారి కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అధికారి జి.రమేష్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎం డి. షహతుల్ల, మచిలీపట్నం, జిల్లా కార్యాలయ సిబ్బంది, వసతిగహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** అమర జీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతిని మండలంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు వాసవి చౌక్ వద్ద గల ఆయన విగ్రహానికి ఎంపీడీవో టి. విజయ సారధి, కార్యదర్శి ఏ జె యల్ నరసింహారావు లు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం వద్ద, పంచాయితీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటాలకు కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ ఏవో ఎండి ఇమ్రాన్, ఆర్ ఐ శివకుమార్, వీఆర్వో భాస్కరరావు, కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** గుడివాడలోని స్థానిక వాసవి చౌక్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు పోకూరి మోహనరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైశ్య సంఘ అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, ప్రముఖులు తిరివీధి శ్రీరాములు, కొత్త మురళీ, కొసెట్టి శ్రీనివాస్, దుడ్డు చిన్నా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి ఆర్ జోజి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవిన్యూ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** తోట్లవల్లూరులో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు భవిరిశెట్టి రంగారావు , మాజీ అధ్యక్షుడు కొత్తా శేష శ్రీనివాసరావు , జిల్లా ప్రాంతీయ కార్యదర్శి తమ్మన ఉమామహేశ్వరరావు, వాసవీక్లబ్ మాజీ అధ్యక్షుడు నంబూరి శివన్నారాయణ , వాసవీక్లబ్ మాజీ కోశాధికారి తమ్మన వెంకట సుబ్బారావు , వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం చైర్మన్ తాడికొండ ఉదయసూర్య సుధాకర్, తాడికొండ సందీప్ తాడికొండ వెంకట హరీష్ , నంబూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** పొట్టి శ్రీరాములు 124వ జయంతి పురస్కరించుకుని ఆదివారం ఏజీ అండ్‌ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేసన్, ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో శ్రీరాములు చిత్రపటానికి వేర్వేరుగా పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఏజీఅండ్స్ ఎస్ కళాశాల ఆవరణలో నిర్వహించిన శ్రీరాములు జయంతి కార్యక్రమంలో అబ్దుల్ సత్తార్, పూర్ణచంద్రరావు, బాపిరాజు, ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబశివరావు, తిరుమలరా వు, రాంబాబు పలువురు సభ్యులు పాల్గొని నివాళులర్పించారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండల అభివద్ధి అధికారి జి ఎస్ వి శేషగిరిరావు మరియు సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. లక్ష్మీపురం శివారు రామానగరంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు .ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు శ్రీనివాసరావు, కోడూరు పూర్ణచంద్రరావు, సిహెచ్ శ్రీనివాసరావు, వరద హరి గోపాల్, సతీష్ పాల్గొన్నారు,



నివాళులర్పిస్తున్న కలెక్టర్ బాలాజీ



గుడివాడలో...



తోట్లవల్లూరులో...



గుడ్లవల్లేరులో...



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రీ సర్వేపై నిందలేయడం సిగ్గుచేటు : టిడిపి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రైతుల గురించి, రైతాంగం సంక్షేమం గురించి మాట్లాడే కనీస అర్హత వైసీపీ నేతలకు లేదని మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. రీ సర్వే గురించి అడ్డగోలుగా మాట్లాడే వైసీపీ నేతలు గత ఐదేళ్ల పాలనలో చేసిన అరాచకాలను ప్రజలు మరిచిపోలేదని ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాజీ ఎంపీపీ కాగిత వేంకటేశ్వర రావు మాట్లాడుతూ గత 9 నెలల్లో రాష్ట్ర అభివద్ధికి పాటుపడిన విధానం చూసి ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నరన్నారని అది చూసి ఓర్వలేక నిందలేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల హామీ మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నామని,. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని పక్కాగా అమలు చేశామని, తల్లికి వందనం త్వరలోనే అమలు చేసేలా కార్యాచరణ రచిస్తున్నామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ అమలు చేయబోతున్నామన్నారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బసయ్య, టీడీపీ నగర కార్యదర్శి పిప్పళ్ల వెంకన్న, రైతు సంఘం అధ్యక్షులు ఆల్ల మాధవ, రైతు అధికార ప్రతినిధి పామర్తి లక్ష్మణ్, సర్పంచ్ సాంబయ్య, రైతు నాయకులు శివాజీ, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇంచార్జ్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్

సభ్యులు చెప్పిన పనులే చేయిస్తున్నాం : ఎంపిపి

ప్రజాశక్తి-గన్నవరం : ఎంపీటీసీ సభ్యులు చెప్పిన పనులే చేయి స్తున్నాం... గ్రామాల్లో జరుగుతున్న పనులను సభ్యులు పరిశీలిం చాలి... మాకు చెప్పడం లేదని అనొద్దు.. గతంలో సభ్యులకు చెప్పకుండా పనులు చేసేసి బిల్లులు ఇక్కడ పెట్టేవారు.. మేము వచ్చిన తర్వాత దానికి స్వస్తి పలికాం.. అని ఇంచార్జ్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్ చెప్పారు. ఆదివారం గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను అధికారులు వివరించారు. జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి బూతి మిల్లిపాడు, అజ్జంపూడి గ్రామాల్లో పనులకు ప్రాధాన్యత ఇస్తే బాగుండేదని అన్నారు. సుధీర్ మాట్లాడుతూ.. మండల పరిషత్తులో ఎంపీటీసీ సభ్యులు చెప్పిన పనులు మాత్రమే గ్రామాల్లో జరుగుతున్నాయని వివరణ ఇచ్చారు. ఆ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు ప్రతిపాదనను తీస్తే పనులు పెట్టి చేయిస్తామన్నారు. విద్యుత్ శాఖ ఏఈ రాజు మాట్లాడుతూ వి ఎన్ పురంలో కరెంట్ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎంపీడీవో స్వర్ణలత ఎస్సీ బీసీ మైనార్టీలకు లోన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ సాతులూరు శివ నాగరాజుకుమారి పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రంజాన్ ఉపవాసమాసం పురస్కరించుకుని దయారా మసీదులో ఆదివారం ఏఎంసీ మాజీ చైర్మన్ అబుకలాం సోదరులు ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఉపవాసం ఉన్నవారు దీక్ష అనంతరం తన తల్లి తండ్రుల జ్ఞాపకార్థం ఇఫ్తార్ విం దు ఇవ్వడం ఎంతో సంతోషక రంగా ఉందని అబుకలాం అన్నారు. వాకర్స్ అసోసియే షన్ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. నగర పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, జలీల్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్ పాల్గొని సేవలందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి ఉయ్యూరు : ముదునూరు సబ్ స్టేషన్లో 33/11 లో 33 కేవీ ఫీడరుకు మరమ్మతుల కారణంగా ముదునూరు, బోళ్లపాడు, సాయిపురం, జబర్లపూడి గ్రామాల పరిధిలో సోమవారం ఉదయ ం 9 నుంచి సాయంత్రం 6 గంటలవరకు వ్యవసాయ వినియోగ దారులకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ ఈఈ కష్ణనాయక్ తెలిపారు. అదేవిదంగా గృహ వినియోగదారులకు కూడా అప్పుడప్పుడూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడ వచ్చని తెలిపారు.

విద్యార్థినికి నగదు ప్రోత్సాహక బహుమతి

ప్రజాశక్తి ఉయ్యూరు : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న పెను మూడి లతిక కు లయన్స క్లబ్ జోనల్ చైర్పర్సన్ ఎండి ఇస్మాయిల్ రూ.5,500 నగదు ప్రోత్సాహక బహుమతి ఆదివారం అందచేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల 1989-1990 సంవత్సరం పదవతరగతి విద్యార్థుల మిత్రబందం ఆధ్వర్యంలో ఇస్మాయిల్కు రంజాన్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. పూర్వ విద్యార్థుల స్నేహపూర్వక కలయిక సందర్భంగా చిన్న సేవాకార్యక్రమం చేశామని మిత్రబందం తెలిపింది. చంద్రశేఖర్, హేమంత్, కరీముల్లా, రామాంజనేయులు, ప్రకాశ్ తదితరులు ఇస్మాయిల్ను అభినంది ంచారు.

సింగలూరు గ్రామాభివృద్ధి స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సింగలూరు గ్రామాభివృద్ధి అందరికీ స్ఫూర్తి అని విజయవాడ దూరదర్శన్‌కు చెందిన ప్రసార భారతి కేంద్ర ప్రాంతీయ వార్తా విభాగాధిపతి, ఉప సంచాలకులు డాక్టర్ జి.కొండలరావు అన్నారు. కుల, మత, రాజకీయాల కతీతంగా స్వామీ వివేకానంద స్ఫూర్తితో గ్రామానికి అన్ని హంగులతో అభివద్ధి చేయటం ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, సరస్వతి దంపతులకే సాధ్యమైందన్నారు. సింగలూరులో ఆయన ఆదివారం పర్యటించి డాక్టర్ బండారు దత్తత తీసుకున్నాక గ్రామంలో జరిగిన అభివద్ధి పనులను పరిశీలించారు. రోడ్లు, రామాలయం, ఆర్వో వాటర్, మహిళలకు విస్తరాకుల కుటీర పరిశ్రమ వంటి ఎన్నో అభివద్ధి అంశాలను ఆయన పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. విస్తరాకుల పరిశ్రమకు చెందిన నూతన కుట్టు మిషన్లను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. తొలుత భారీ వివేకానందుని విగ్రహానికి డాక్టర్ కొండలరావు పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. తాను దేశమంతా ఎన్నో చోట్ల పర్యటించినా...ఇలాంటి గ్రామస్తులంతా సంయుక్తంగా అభివద్ధి చేసుకున్న గ్రామాన్ని చూడలేదని కితాబిచ్చారు. కార్యక్రమంలో సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ, జీఈసీ సూపరెంటెండెంట్ గద్దె సోమరాజు, ఉప సర్పంచి నందం శ్రీనివాసరరావు, గ్రామస్తులు నందం నాగ సుధాకర్, దోనేపూడి ప్రసాద్, రమణయ్య, లక్ష్మణరావు, నాగ మల్లేశ్వరరావు, పైడేశ్వరరావు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



కొండలరావును సన్మానిస్తున్న దృశ్యం

కూరగాయలు వితరణ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం దాసాం జనేయ స్వామి, వెంకటేశ్వరస్వామి గుడి వద్దనుండి గన్నవరం గ్రామ స్థుల సహాయ సహకారములతో 3500 కేజీ ల కూరగాయలను ద్వారక తిరుమల (చిన్నతిరుపతి)కు వాహనం లో ఆదివారం పంపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ఈశ్వరరావు, మండవ వెంకటప్రభాకరరావు, తుమ్మల మురళీ కష్ణ, కొణసాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వయం సహాయక రుణాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇండియన్ బ్యాంక్ విజయవాడ జోన్ ఆధ్వర్యంలో నగరంలోని తుమ్మలపల్లి కళా క్షేత్రం నందు ఆదివారం స్వయం సహాయక సంఘాలకు రుణాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ జోన్ మేనేజర్ ఎం .రాజేష్ మాట్లాడుతూ కృష్ణా, ఎన్ టి ఆర్ జిల్లాల్లో 4 వేల గ్రూపుల ఇండియన్ బ్యాంక్ కు ఉన్నాయని అన్నారు. జోన్ పరిధిలోని 42 శాఖలు ఎస్ హెచ్. జి గ్రూపుల ఆర్థిక అవసరాలు తీర్చడానికి పనిచేస్తున్నాయని అన్నారు. బ్యాంక్ ఎఫ్ జీ ఎం. రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో 400 శాఖలలో 700 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకింగ్ విభాగం జనరల్ మేనేజర్ వి.చంద్రశేఖరం, అమరావతి జోనల్ మేనేజర్ డి. ఎస్.మూర్తి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - మైలవరం : ఈ నెల 17 నుండి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎల్.బాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం ఆరు పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఎస్వీఆర్‌జి బాయ్స్ హైస్కూల్ మైలవరం 235, ఎంబి ఎం బాలిక ఉన్నత పాఠశాల 240, ఎల్‌హెచ్ఆర్ గవర్నమెంట్ హైస్కూల్ మైలవరం 238, వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మైలవరం 240, ఎస్ఎస్‌కె మైలవరం 235, చిలుకూరు వారి గూడెం జడ్పీ హైస్కూల్ 240, మొత్తం 1428 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతున్నారు అన్నారు. ఓపెన్ టెన్త్ క్లాస్ ఎగ్జామినేషన్ కు సంబంధించి మూడు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 208 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష సమయానికి కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. మంచినీరు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. **జగ్గయ్యపేట :** మండలం, పట్టణంలో పదో తరగతి రెగ్యులర్, ఓపెన్ పరీక్షలు 17 సెంటర్లలో సోమవారం నుండి జరుగుతాయని, ఈ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని రెగ్యులర్‌గా 10 సెంటర్లలో, ఓపెన్ 10వ తరగతి పరీక్షలకు 7 సెంటర్లలో 1610 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ఆయా సెంటర్లలో 17 మంది చీఫ్ సూపరింటెండెంట్, 17 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్, 106 మంది ఇన్విజిలేటర్‌లు ఈ పరీక్షల నిర్వహణకు కేటాయించినట్లు ఎంఇఒ ఎల్.చిట్టిబాబు తెలిపారు.

ప్లాస్టిక్ కవర్ల వినియోగదారుల నుంచి రుసుం వసూలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం దిశగా కొండపల్లి మున్సిపాలిటీ అధికారులు చర్యలు ప్రారంభించారు.చర్యలలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను తెలియ జేస్తున్నప్పటికి, విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం నానాటికి పెరిగిపోతున్న నేపథ్యంలో చర్యలకు పూనుకున్నారు అధికారులు తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం రద్దీగా ఉండే చికెన్, కూరగాయలు, కిరాణా షాపుల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న చిరు వ్యాపారులకు కొండపల్లి మునిసిపాలిటీ సిబ్బంది అపరాధ రుసుం వసూలు చేశారు.మొదటి తప్పుగా రూ. 300 అపరాధ రుసుం వసూలు చేస్తున్నామని, ఇక నుంచి ఏ దుకాణం లో అయినా కవర్లు వాడితే రూ.2000 అపరాధ రుసుం వసూలు చేస్తామని అని హెచ్చరికలు జారీ చేశారు.

ఆంధ్రా హాస్పటల్స్‌లో తల్లిపాలు బ్యాంకు ప్రారంభం

సినీ నటుడు మహేష్‌బాబు సతీమణి నమ్రతచే ప్రారంభం



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆంధ్ర హాస్పిటల్స్‌లో గుండె ఆపరేషను చేయించుకున్న చిన్నారులతో ప్రముఖ సినీ నటుడు మహేష్ బాబు సతీమణి నమ్రత ఆదివారంనాడు కొద్దిసేపు సరదాగా గడిపారు. విజయవాడ విచ్చేసిన ఆమె ప్రకాశం రోడ్డులోని ఆంధ్రా హాస్పటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మిల్క్ బ్యాంకును ముఖ్య అతిథిగా హాజరైన నమ్రత ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో నమ్రత మాట్లాడుతూ, అంతర్జాతీయ సంస్థ సమకూర్చిన నిధులతో విజయవాడ మదర్స్ మిల్క్ బ్యాంకు ప్రాజెక్ట్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆంధ్ర హాస్పిటల్స్ సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ రూ.37,24,459.00ల వ్యయంతో అనేక కారణాల వల్ల తల్లిపాలు అందని నవజాత శిశువులకు అదనపు తల్లిపాలు కలిగిన దాతల ద్వారా చనుపాలు సేకరించి, అందించాలన్నది ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తద్వారా సంవత్సరానికి సుమారు 7200 నవజాత శిశువులు లబ్ది పొందుతారని పేర్కొన్నారు. డబ్బా పాలు వద్దు– తల్లి పాలు ముద్దు అనే నానుడి ప్రకారం సహజంగా తల్లి నుండి చనుపాలు నోచుకోలేని నవజాత శిశువులకు ఈ ప్రాజెక్ట్ గొప్ప వరం అన్నారు. విజయవాడ ఆంధ్ర హాస్పిటల్స్ ఈ ప్రాజెక్టుకు మౌలిక వసతులు కల్పించి శాశ్వతమైన ప్రాజెక్టుగా నిర్వహించడానికి ముందుకు రావడం పట్ల వారిని అభినందించారు. ఇటువంటి ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌లో మొట్ట మొదటిదని చెప్పారు. తల్లిపాలు శ్రేష్ఠమైనవని, తల్లిపాలు తక్కువ ఉన్నా వారికి, నెలలు నిండకుండా పుట్టిన వారికి, బరువు తక్కువతో పుట్టిన వారికి ఈ మదర్స్ మిల్క్ బ్యాంకు ద్వారా పాలు ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత 25 సంవత్సరాలుగా వైద్య రంగంలో ముఖ్యంగా పేదవారికి, మధ్య తరగతి వారికి అనేక సేవలను అందిస్తున్న ఆంధ్ర హాస్పిటల్స్ అధినేత డాక్టర్ పి.వి.రమణమూర్తి, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ పి.వి.రామారావు, డాక్టర్ పద్మ తదితరులు హాస్పిటల్స్‌లో అందిస్తున్న సేవలను ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.వి.రమణమూర్తి, డాక్టర్ పి.వి.రామారావులు మాట్లాడుతూ, చిన్న పిల్లలకు హార్ట్ సర్జరీల నిమిత్తం మహేష్‌బాబు, ఆయన సతీమణి నమ్రత అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ వారిని చిన్నపిల్లల హార్ట్ సర్జరీస్, ప్రస్తుత మదర్ మిల్క్ బ్యాంకు ప్రాజెక్టుకు నిధులు సమకూర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత 10 సంవత్సరాల్లో 4500 పైగా పిల్లల హార్ట్ సర్జరీలు, ఇంటర్వెన్షన్స్ విజయవంతంగా చేసినందుకు నమ్రత, మహేష్ బాబు ఫౌండేషన్‌కి, ఆంధ్ర హాస్పిటల్స్ యాజమాన్యానికి పిల్లల కార్డియాక్ టీమ్‌కి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పిల్లల కార్డియాలజిస్ట్ కె.విక్రమ్, కార్డియాక్ టీమ్ పాల్గొన్నారు.

నగరంలో రాబిన్ హుడ్ చిత్ర యూనిట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో రాబిన్ హుడ్ చిత్ర బృందం సందడి చేసింది. రాబిన్ హుడ్ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని, క్రైమ్ కామెడీ థ్రిల్లర్ అంశాలు ఈ చిత్రంలో పుష్కలంగా ఉన్నాయని ప్రముఖ కథానాయకుడు నితిన్ తెలిపారు. ఆస్ట్రేలియా ప్రముఖ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ చిత్రంలో ఒక ముఖ్య పాత్రలో ప్రేక్షకులను కనువిందు చేయనున్నారని తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. బందర్ రోడ్‌లోని ఒక హోటల్లో విలేకరుల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హీరో నితిన్ మాట్లాడుతూ ఈ నెల 28న ప్రపంచవ్యాప్తంగా రాబిన్ హుడ్ చిత్రం విడుదల కానుందని, దుర్గమ్మ ఆశీస్సులతో చిత్ర ప్రమోషన్ విజయవాడ నగరం నుంచి ప్రారంభించామని చెప్పారు. రాబిన్ హుడ్ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో గతంలో తాను నటించిన భీష్మ చిత్రం విజయవంతం అయ్యిందన్నారు. రాబిన్ హుడ్ చిత్రం కూడా అదే రీతిలో సక్సెస్ అవుతుందని భావిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను త్వరలో కలవనున్నట్లు చెప్పారు. అనంతరం దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ తాను విజయవాడలోనే చదువుకొని దర్శకుడుగా మారానని, తాను దర్శకత్వం వహించిన చలో భీష్మ సినిమాలను ప్రేక్షకులు ఎంతగానో విజయవంతం చేశారని, నితిన్‌తో రెండోసారి డైరెక్ట్ చేసిన రాబిన్ హుడ్ చిత్రం కూడా విజయవంతం అవుతుందని ఆశిస్తున్నానన్నారు. అనంతరం నిర్మత రవిశంకర్ మాట్లాడుతూ నితిన్ అన్ని క్యారెక్టర్లకు సరిపోయే హీరో అని, క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కానున్నారని చెప్పారు. త్వరలో పుష్ప త్రీ చిత్రం షూటింగ్ మొదలు కానుందని, మూడు సంవత్సరాల వ్యవధిలో ఈ చిత్రాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న హీరో నితిన్

ఎల్‌విపిఇఐ ఆధ్వర్యంలో గ్లకోమా అవగాహనా వాక్



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కంటి వ్యాధుల్లో గ్లకోమా తీవ్రతరమైందని, గ్లకోమా సోకితే అంధత్వం సంభవించే ప్రమాదం ఉందని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో గ్లకోమా కన్సల్టెంట్ ఆఫ్తల్మాలజిస్ట్ డాక్టర్ మయాంక్ రాయ్ తెలిపారు. గ్లకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆదివారం గ్లకోమా అవగాహన వాక్ నిర్వహించారు. తొలుత ఈ ర్యాలీని పెనమలూరు శాసన సభ్యులు బోడే ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ వైద్యులు మయాంక్ రాయ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గ్లకోమా ఉన్నవారి సంఖ్య దాదాపు 80 మిలియన్లు ఉందన్నారు. దాదాపు 50 శాతం మందికి అది సోకినట్లు తెలిదని, వ్యాధి ముదిరే వరకు లక్షణాలు బయటపడవన్నారు. గ్లకోమా తీవ్రదశకు వచ్చేవరకూ లక్షణాలు కనబడకపోవడంతో చికిత్స చేయకపోతే, గ్లకోమా అంధత్వానికి దారితీయవచ్చన్నారు. 40 ఏళ్ల వయస్సు పైబడిన ప్రతి 200 మందిలో ఒకరికి, 80 ఏళ్ల పైబడిన ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి గ్లకోమా ఉందన్నారు. అందుబాటులో ఉన్న గణాంకాలు 1.2 కోట్ల భారతీయులు (భారత జనాభాలో 4.5 శాతం) గ్లకోమా బారిన పడుతున్నారని సూచిస్తున్నాయన్నారు. అందులో 11 లక్షలమంది గ్లకోమా కారణంగా అంధులయ్యారన్నారు. తరచూ కంటి పరీక్షలు నిర్వహించుకోవడం చాలా ముఖ్యమన్నారు. గ్లకోమా వ్యాధి గురించి అవగాహన పెంచడానికి ఎల్‌విపిఇఐ నేత్ర సంరక్షణ వ్యవస్థ మార్చి 8, 16 తేదీలలో గ్లకోమా అవగాహన వారోత్సవాన్ని నిర్వహించిందన్నారు. వారం రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక మాధ్యమంలో ప్రచారాలు, ప్రాక్టీసు చేస్తున్నవారి కోసం వర్క్‌షాప్‌లు నిరంతర వైద్యవిద్య (సిఎంఇ) సెషన్‌లు ఉన్నాయని తెలిపారు.

కరాటేలో తిరువూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : జెఎస్ కెఎస్ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ ఆధ్వర్యంలో నేడు మచిలీపట్నంలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తిరువూరుకు చెందిన హర్షా కరాటే స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. జి.రాజేశ్వరి, సాయికిరణ్ ప్రథమ స్థానం, ఎన్.జాహ్నవి, టి.దీక్ష, శశాంకరెడ్డి ద్వితీయ స్థానాలు సాధించినట్లు కోచ్ మొతే నాగేశ్వరరావు తెలిపారు.

ఇసుక లారీలు పట్టివేత

ప్రజాశక్తి - తిరువూరు : పట్టపగలే హైవేపై తెలంగాణకు తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్ లారీలను ఎస్ఐ సత్య నారాయణ ఆదివారం అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తిరువూరు చిరునామాతో బిల్లు తీసుకుని తెలంగాణా రాష్ట్రానికి తరలిస్తున్నారని ఎస్ఐ తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠినంగా శిక్షిస్తామని ఎస్ఐ తెలిపారు. అక్రమ ఇసుక వెనుక ఎంతటివారున్నా ఉపేక్షించేది లేదన్నారు. ఉచిత ఇసుక మాటున అక్రమార్కులు తిరువూరు మీదగా తెలంగాణకు ప్రతిరోజు ఇసుక లోడుతో టిప్పర్లు, లారీలు వెళ్తున్నాయి. లబ్ధిదారుల కోసమంటూ తిరువూరులోనే ఒక ప్రదేశంలో ఇసుకను డంప్ చేస్తూ రాత్రి సమయంలో సరిహద్దు తెలంగాణా గ్రామాల్లో విక్రయిస్తున్నారు.

అత్యుత్తమ ఫీచర్లతో సామ్‌సంగ్ ఎఫ్16 5జీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్ బ్రాండ్ సామ్‌సంగ్, దాని ప్రసిద్ధ గెలాక్సీ ఎఫ్ సిరీస్ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ, గెలాక్సీ ఎఫ్16 5జీని విడుదల చేసిందని సామ్‌సంగ్ బిజినెస్ డైరెక్టర్ అక్షయ్ ఎస్.రావు అన్నారు. నగరంలోని సంస్థ షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఎఫ్ 16 5జీ అద్భుతమైన ఎల్ఇడి డిస్‌ప్లే, 50 ఎంపి ట్రిపుల్ కెమెరా, ఆరు తరాల ఆండ్రాయిడ్ అప్‌గ్రేడ్‌లు వంటి సదుపాయాలున్నాయని అన్నారు. ఆరేళ్ల భద్రతా నవీకరణల వంటి ఆహ్లాదకరమైన, ఈ విభాగంలో అత్యుత్తమ ఫీచర్‌లను అందిస్తూ గెలాక్సీ ఎఫ్ సిరీస్ వారసత్వాన్ని కొనసాగి స్తోందని తెలిపారు. జెన్ జి యొక్క వేగవంతమైన జీవనశైలికి అనుగుణంగా ఇది రూపొం దించబడిందని తెలిపారు, అసాధార ణమైన వినియోగదారు అనుభవం కోసం పని తీరు, మన్నిక, వినోదాన్ని సజావుగా మిళితం చేస్తుందని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ డైరెక్టర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.

ఈద్గా గోడలు నిర్మించాలని ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గత ఆగస్టులో వచ్చిన వరదల వల్ల పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో ముస్లింల ప్రార్థన స్థలం ఈద్గాకు రెండు వైపుల గోడ కూలిపోయిందని, ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి గోడ నిర్మాణం పూర్తయ్యేలా చేయాలని స్థానిక ముస్లింలు ఆదివారం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ గోడ నిర్మాణం పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిములు పాల్గొన్నారు.